

# మనం

## నల్లగొండ

### సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం | 11 | నవంబర్ | 2023 | పేజీలు: 8

## మరోసారి ఆశీర్వదించండి



**సూర్యాపేట టౌన్ నవంబర్ 10 మనం న్యూస్:** సూర్యాపేటలో రెండు సార్లు విజయం సాధించి, ఇక్కడి ప్రాంతాన్ని అభివృద్ధి చేసిన మంత్రి జగదీష్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించండని మంత్రి తండ్రి గుంటకండ్ల చంద్రారెడ్డి కోరారు. శుక్రవారం పట్టణంలోని 18వ వార్డులో ఇంటింటికి బిఆర్ఎస్ పార్టీ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...... స్వరాష్ట్రం ఏర్పడకముందు, ఉమ్మడి రాష్ట్రంలో ఉన్న సూర్యాపేట, 2014 తర్వాత బిఆర్ఎస్ పాలనలో జరిగిన పురోగతిని చూసి మీ ఆమూల్యమైన ఓటును వేయాలన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధి కోసం, పార్టీలకు అతీతంగా ప్రజలంతా ఏకమై గులాబి పార్టీని గెలిపించాలని కోరారు.

## తెలంగాణలో కాంగ్రెస్ దే అధికారం

- బీజేపీ, బీఆర్ఎస్ రెండు ఒకటే
- కేసీఆర్‌ను ఫాంహౌజ్‌కి పరిమితం చేదాం
- కర్ణాటక డిప్యూటీ సీఎం డికే. శివకుమార్

**హుజూర్‌నగర్,నవంబర్10,మనంన్యూస్:** నవంబర్ 30న తెలంగాణలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజార్టీ గెలిచి అధికారంలోకి వస్తుందని కర్ణాటక డిప్యూటీ సీఎం డికే. శివకుమార్ అన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఇందిరా సెంటర్‌లో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నిర్వహించిన రోడ్డు షోలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డితో పాటు ముఖ్యఅతిథులుగా కర్ణాటక డిప్యూటీ సీఎం డికే. శివకుమార్, ఏపీ కాంగ్రెస్ అధ్యక్షులు రఘువీరారెడ్డిలు పాల్గొని మాట్లాడుతూ.... హుజూర్‌నగర్‌లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియా గాంధీకి కృతజ్ఞతగా తెలంగాణ ప్రజలు ఈ ఎన్నికల్లో కాంగ్రెస్‌ను గెలిపించి అధికారంలోకి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే ప్రజలకిచ్చిన 6గ్యారంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామని ముఖ్యమంత్రి కేసీఆర్ అవినీతికి పరాకాష్టగా కాళేశ్వరం ప్రాజెక్ట్ నిలిచిందన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రహస్య



మిత్రులని బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే బీజేపీకి ఓటు వేసినట్లే అన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు కర్ణాటకకు వస్తే మా ప్రభుత్వం ప్రజలకిచ్చిన 5గ్యారంటీ పథకాలు 100శాతం అమలు చేస్తున్నామని నిరూపిస్తామన్నారు. ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రఘువీరారెడ్డి మాట్లాడుతూ..... మంచి పరిపాలన అనుభవం ఉన్న నాయకుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అని శివపార్వతులు లాంటి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి-పద్మావతిలను హుజూర్‌నగర్, కోదాడ లలో అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 50వేల ఏకరాలకు సాగునీరు అందించిన అపర భగీరథుడు మీ ఉత్తముడే అన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్‌పద్మావతిరెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 'కారు మనదే..సర్కారు మనదే'

- రాష్ట్ర మంత్రి జగదీష్ రెడ్డి



**చిట్యాల, నవంబర్ 10 (మనం న్యూస్ ):** తెలంగాణ మలిదశ ఉద్యమ నాయ కుడు, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ నూతనంగా కొన్న నూతన కారు ను ప్రారంభించి స్వయంగా నడిపిన రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి 'కారు మనదే సర్కారు మనదే' అని అన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మూడోసారి ముఖ్యమంత్రి గా కేసీఆర్ ప్రమాణ స్వీకారం చేయబోతున్నారు అని అన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం చేయని ప్రజా సంక్షేమ పథకాలు కేసీఆర్ ప్రభుత్వం చేసిందన్నారు. ప్రజల సంపూర్ణ మద్దతు మాకే ఉందని అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పన్నెండు కు పన్నెండు ఎమ్మెల్యే స్థానాలను మంచి మెజార్టీతో గెలుస్తామని అన్నారు. తెలంగాణ ఉద్యమకారులు పార్టీ కార్యకర్తలు ప్రతినిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలకు సంక్షేమ పథకాలను వివరిస్తూ పనిచేయాలని కోరారు. సంజయ్ దాస్ గౌడ్ ను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో చెరువుగట్టు దేవస్థానం మాజీ పాలకవర్గ సభ్యుడు కొల్లోజు శ్రీనివాస్, కూనూరు శంకర్ గౌడ్, జనపాల చరణ్ తదితరులు పాల్గొన్నారు.

### భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్

## మార్పునకు కృషి చేస్తా

- డబుల్ ఇంజన్ సర్కారుతో తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలి...
- కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్



**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 10(మనం న్యూస్):** భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరు నారాయణ రెడ్డి నామినేషన్ సందర్భంగా శుక్రవారం భువనగిరి పట్టణంలో కనీ వినీ ఎరుగని రీతిలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ ఠాకూర్ పాల్గొన్నారు. భువనగిరి పట్టణంలోని సాయిబాబా గుడి నుండి వినాయక చౌరస్తా వరకు జన సమూహంతో వెళ్తున్న ర్యాలీలో ఈ సందర్భంగా అనురాగ్ ఠాకూర్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశ ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారని, తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసి డబుల్ ఇంజన్ సర్కారుతో తెలంగాణను అభివృద్ధి చేసుకోవాలని, తెలంగాణలో బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేయాలంటే బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థులను గెలిపించుకునే బాధ్యత బిజెపి నాయకులు కార్యకర్తలదే అని, భువనగిరిలో గూడూరు నారాయణ రెడ్డినీ గెలిపిస్తే ట్రిబుల్ ఆర్ అలైన్ మెంట్ **మిగతా 2లో...**



నిందితురాలు శిల్ప

### భువనగిరి కలెక్టరేట్లో దారుణం...

## ఏఈఓపై ఏవో కత్తితో దాడి

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 10 (మనం న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టరేట్లో కత్తిపోటుతో దాడి సంఘటన శుక్రవారం కలకలం రేపింది. ఆత్మకూరు మండలంలో ఏఈవోగా పనిచేస్తున్న మనోజ్ పై మండల వ్యవసాయ అధికారి శిల్ప కత్తితో దాడి చేసింది. దీంతో మనోజ్ మెడ పై గాయాలయ్యాయి. వ్యవసాయ అధికారి కార్యాలయంలోనే గొడవ గొడవపడిన వారు నడుచుకుంటూ కిందికి వచ్చి వెనకవైపు వెళ్లి వాగ్వివాదానికి దిగారు. ఆగ్రహానికి లోనైనా శిల్పా మనోజ్ పై కత్తితో దాడి చేసింది. పోలీసులు ఆమెను అదుపులో తీసుకున్నారు. గాయపడిన మనోజ్ ను ఆసుపత్రికి తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.



### ప్రతి ఒక్కరూ ఓటు హక్కును

## వినియోగించుకోవాలి

**భువనగిరి, నవంబర్ 10 (మనం న్యూస్):** ఈ నెల 30 వ తేదీ పోలింగ్ రోజున అందరూ తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే ప్రజలను కోరారు. తెలంగాణ రాష్ట్ర సాధారణ ఎన్నికలు 2023 పురస్కరించుకొని శుక్రవారం నాడు కలెక్టరేటు కార్యాలయంలో మీడియా సిబ్బందితో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్లో ఆయన ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లను వివరించారు. భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి నామినేషన్స్ చివరి రోజైన **మిగతా 2లో...**




### సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలి: మాజీ సీఎల్పీ నేత జనారెడ్డి

**చింతపల్లి నవంబరు 10 (మనం న్యూస్):** ఎన్నికల్లో ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన సీఎం కేసీఆర్ ప్రభుత్వాన్ని భూస్థాపితం చేయాలని మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి పేర్కొన్నారు. నల్గొండ జిల్లా దేవరకొండ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి నేనావత్ బాలునాయక్ నామినేషన్ ప్రక్రియలో శుక్రవారం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు పూర్తిస్థాయిలో అమలు చేయకుండా కేవలం రాజకీయ ధోరణితో ముందుకెళ్లడం సరికాదన్నారు. ప్రాజెక్టుల కోసం ప్రజాధనాన్ని ఖర్చు చేసి నాణ్యత ప్రమాణాలు పాటించకుండా నిర్మించడం వల్ల కాళేశ్వరం ప్రాజెక్టు వద్ద వంతెన నిర్మాణ పనులు కూలిపోవడం బాధాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అధినేత్రి సోనియా గాంధీ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేస్తే సీఎం కేసీఆర్ పరిపాలన కొనసా గిస్తూ ప్రజాధనాన్ని దుర్వినియం చేయడం జరిగిందని ఎద్దేవా చేశారు. డిండి, ఎత్తిపోతల ప్రాజెక్టు పనులు పూర్తి చేయ కుండా కేవలం మోసపూరితమైన ప్రకటనలు చేస్తూ ప్రజాధనాన్ని ఖర్చు చేయడం జరిగిందని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, కొండమల్లేపల్లి ఎంపీపీ దూదిపాల రేఖ శ్రీధర్ రెడ్డి, చింతపల్లి ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు అంగిరేకుల గోవర్ధన్, ఊరే లక్ష్మణ్, చింతపల్లి సర్పంచ్ ముచ్చర్ల యాదగిరి, ఎరుకల వెంకటయ్యగౌడ్, లింగంపల్లి వెంకటయ్య, గోవింద్ గిరి, గ్రామ శాఖ అధ్యక్షుడు మహమ్మద్ ఖలీల్, ఇమ్రాన్, రహీమ్ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిపి గుత్త ఉమాప్రేమ్‌చందర్‌రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 10, మనం న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన ఎంపిపి గుత్త ఉమాప్రేమ్ చందర్‌రెడ్డి శుక్రవారం మునుగోడు కాంగ్రేస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి ఆద్వర్యంలో మునుగోడులోని కాంగ్రేస్ పార్టీ క్యాంప్ కార్యలయంలో శుక్రవారం కాంగ్రేస్ పార్టీ తీర్థపుచ్చుకున్నారు. అయనతో పాటు వెంకంబాయితండాకు చెందిన పలువురు నాయకులు కాంగ్రేస్ పార్టీలో చేరారు.

## ఇండిపెండెంట్‌గా పటేల్ రమేష్‌రెడ్డి




**సూర్యాపేట టౌన్ నవంబర్ 10 మనం న్యూస్:** అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సూర్యపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటి పడ్డ మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి, ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పటేల్ రమేష్‌రెడ్డి విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలోనే గురువారం రాత్రి వెల్లడించిన తుది జాబితాలో రమేష్‌రెడ్డి పేరు లేకపోవడంతో, ఆయన తన కుటుంబ సభ్యులు ఎంతో ఆవేదన చెందారు. దీంతో పటేల్ అనుచరులు అదే రాత్రి జాతీయ రహాదారిపై కొంత సేపు నిరసన తెలిపారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రమేష్‌రెడ్డి మాట్లాడుతూ..... తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్ ఇవ్వకుండా కొంతమంది అడ్డుకున్నారని, ఇది కేవలం మంత్రి జగదీష్‌రెడ్డిని గెలిపించేందుకు జరిగిన కుట్ర అని, ఎంతో నమ్మించి చివరి నిమిషంలో పార్టీ అధిష్టానం, రేవంత్ రెడ్డిలు మోసం చేశారని ఆరోపించారు. ఏదిఏమైన తను తప్పకుండా ఎన్నికల బరిలో స్వాతంత్ర్య అభ్యర్థిగానైనా పోటి చేస్తానని, ప్రజల మద్దతు తన కు ఉందని, తన ముఖ్య అనుచరులు, నాయకులు, కార్యకర్తల అభిష్టంమేరకు పోటి చేస్తానని, మంత్రిని మరోసారి గెలిపించాలని చేసిన పని అని, దీనికి రానున్న ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారని పేర్కోన్నారు. అనంతరం కార్యకర్తలు, అభిమానులతో కలిసి మరోసారి ఇండిపెండెంట్‌గా నామినేషన్ వేశారు.

## బిఎస్పీలో చేరికలు



**సూర్యాపేట టౌన్ నవంబర్ 10 మనం న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని దురాజ్‌పల్లి, జయరాం గుడి తండాకు చెందిన వివిధ పార్టీల కార్యకర్తలు శుక్రవారం బిఎస్పీ ఎమ్మెల్యే అభ్యర్థి వట్టె జానయ్య యాదవ్ సమక్షంలో పార్టీ కండువ కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో నల్లబోతు లింగయ్య, గణేష్, నాగయ్య, లచ్చిరాం, చాంప్ల, చందు, పంతుల, రాము, లచ్చు, బుజ్జి, సాలమ్మ తదితరులు ఉన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి

(మొదటి పేజి తరువాయి)

శుక్రవారం వరకు 29 మంది అభ్యర్థులు 44 నామినేషన్ సెట్స్ వేశారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 31 మంది అభ్యర్థులు 49 నామినేషన్ సెట్స్ వేశారని తెలిపారు. వీటిపై ఈనెల 13 న రిటర్నింగ్ అధికారి కార్యాలయాలలో పరిశీలన జరుగుతుందని, 15 న సాయంత్రం 3 గంటల వరకు నామినేషన్స్ ఉపసంహరణకు సమయమని తెలిపారు. ప్రతి అభ్యర్థికి ఎన్నికల ఖర్చు 40 లక్షల లోపు ఉంటుందని, ఎన్నికల ఖర్చు వివరాల నమోదు కోసం అసిస్టెంట్ ఎక్స్పెండీచర్ అబ్జర్వర్స్, అకౌంటింగ్ టీములు, వీడియో సర్వైలెన్స్ టీములు, వీడియో వీవింగ్ టీములు, ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు ఈనెల 9 నుండి క్షేత్రస్థాయిలో ఎన్నికల నియమావళిని పకడ్బందీగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ఎన్నికలకు సంబంధించిన ఫిర్యాదులను సి -విజిల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చునని, ఇప్పటి వరకు 39 ఫిర్యాదులు నమోదు అయ్యాయని, వీటిలో 16 ఫిర్యాదులు ప్రజలు టెస్టింగ్ కోసం చేశారని, 2 ఫిర్యాదులు పోచంపల్లి గోదాము గురించి వచ్చినాయ ని, వాటిని పరిష్కరించడం జరిగిందని, మిగతా ఫిర్యాదులు ప్రచార ప్లెక్సీలు, పోస్టర్స్ పై వచ్చాయని, వాటిని పరిష్కరించడం జరిగిందని తెలిపారు. సి -విజిల్ యాప్ గ్రామ స్థాయిలో అందరికి అవగాహన కలిగేలా ప్రచారం చేస్తున్నామని, ఎన్నికలలో నిబంధనలు ఉల్లంఘనకు సంబంధించి యాప్ డౌన్ లోడ్ చేసుకొని ఫోటో పంపించితే వెంటనే చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. మీడియా ద్వారా ప్రజలను, ఓటర్లను కోరేదేమింటంటే మీరు సి -విజిల్ యాప్ వినియోగించాలని, తద్వారా ఎన్నికలను పారదర్శక పూర్వకంగా జరిగేందుకు సహకారం ఆదించాలని కోరారు. దీనితో పాటు 1950 ద్వారా కూడా ఫిర్యాదులు చేయవచ్చునని, ఈ రోజు వరకు 123 ఫిర్యాదులు అందాయని, వీటిలో చాలా వరకు సందేహాలు వ్యక్తం చేశారని, వారికి సరైన సలహాలు అందించడం, సంబంధిత పరిష్కారాలను తెలుపడం, సంబంధిత రిటర్నింగ్ అధికారులకు వాటి సమాచారం అందించడం జరిగిందని తెలిపారు. గత అక్టోబరు 4 న ఫైనల్ ఓటరు జాబితా పబ్లిష్ జరిగిందని, 11,108 మంది ఓటర్లు పెరిగారని, భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 2 లక్షల 86, 941 ఓటర్లు ఉన్నారని, ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 2 లక్షల 33 వేల 267 ఓటర్లు ఉన్నారని, ఇందులో 18 నుండి 19 సంవత్సరాల వయస్సు గల 3431 మంది యువ ఓటర్లు కలిశారని తెలిపారు. ఎన్నికలను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, జిల్లాలో ఇప్పటి వరకు 3 కోట్ల 30 లక్షల 58 వేల నగదును జప్తు చేయడం జరిగిందని, 5 కిలోల బంగారం, 7 కిలోల వెండి, 2 కిలోల గంజాయిని సీజ్ చేయడం జరిగిందని, ఒక లక్షా 11వేల లీటర్ల అక్రమ రవాణా మద్యాన్ని పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఇందుకు సంబంధించి 74 దరఖాస్తులు వచ్చాయని, వీటిలో 73 దరఖాస్తులను క్లియర్ చేయడం జరిగిందని తెలిపారు. ఒక కేసులో పది లక్షలకు పైగా నగదు ఉన్నందున ఐటి శాఖ వారికి తెలుపడం జరిగిందని అన్నారు. సువిధ ద్వారా అనుమతులు పొందవచ్చునని, ఇచ్చిన అనుమతులకు సంబంధించి సభలు, ర్యాలీలు, సమావేశాలను వివిధ టీములు పర్యవేక్షిస్తాయని తెలిపారు. జిల్లాలో ఎన్నికల పర్యవేక్షణకు సి.ఎన్. మహేశ్వరన్ సీనియర్ ఐఎఎస్ అధికారి సాధారణ పరిశీలకులుగా వచ్చారని, వారికి కూడా ఫిర్యాదులు అందించవచ్చునని, ప్రతిరోజూ సాయంత్రం 4 గంటల నుండి 5 గంటల వరకు కలెక్టరేటులోని స్టేట్ ఛాంబర్లో వారు ఫిర్యాదుల స్వీకరణకు అందుబాటులో ఉంటారని, అలాగే ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ గా సీనియర్ డిఫైన్స్ అధికారి రాకేశ్ కుమార్ కూడా పర్యవేక్షిస్తారని తెలిపారు. అలాగే పోలీసు అబ్జర్వర్ కూడా ఎన్నికలను పరిశీలిస్తారని తెలిపారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణలో పాల్గొంటున్న 13 అత్యవసర విభాగాలకు చెందిన సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించడం జరిగిందని, అలాగే ఆలేరు నియోజక వర్గానికి సంబంధించి 80 సంవత్సరాలు పైబడిన 159 సీనియర్ సిటిజెన్స్, 152 మంది దివ్యాంగులకు, భువనగిరి నియోజక వర్గానికి సంబంధించి 80 సంవత్సరాలు పైబడిన 177 మంది సీనియర్ సిటిజెన్స్, 132 మంది దివ్యాంగులకు 12D ఫామ్ ద్వారా వారికి ఎన్నికల నిబంధనల మేరకు ఇంటి వద్దనే ఓటు వేయడం కల్పిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30న పోలింగ్ రోజున ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరూ ఓటు వేయాలని, ప్రజాస్వామ్య పండుగైన ఎన్నికలలో మీ వంతు భాగస్వామ్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ పోలీసు కమిషనర్ రాజేశ్ చంద్ర, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టరు ఎ. భాస్కరరావు పాల్గొన్నారు.

# భువనగిరి బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిని గెలిపిస్తే ట్రిబుల్ ఆర్ అలైన్మెంట్ మార్పునకు కృషి చేస్తా





(మొదటి పేజి తరువాయి)

మార్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా నారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో పనిచేయడం చాలా సంతోషంగా ఉందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత భువనగిరి ప్రాంతంలో ఐటీ హబ్ ఏర్పాటు చేసి 30 వేల మందికి ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని, ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత స్వంత నిధులతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేస్తానని, వలిగొండ మండలాన్ని హెచ్ ఎం డి ఏ పరిధిలోకి తీసుకొచ్చి వలిగొండ మండలాన్ని అభివృద్ధి చేస్తానని, మూసినది ప్రక్షాళన చేపిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఏలె చంద్రశేఖర్, సీన్ రెడ్డి, బి జె పి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాశం భాస్కర్, కిసాన్ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్ మోహన్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు పాద రాజు ఉమాశంకర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మాయ దశరథ, విజయ్ భాస్కర్ రెడ్డి, జిల్లా కార్యదర్శి పంచేద్దుల బలరాం, కౌన్సిలర్ రత్నపురం బలరాం, కవితా నర్సింహ చారి, విజయ్ కుమార్, బొర్రా రాకేష్, బిజెవైఎం నాయకులు పట్నం కపిల్, పుల్ల శివ, జిల్లా నాయకులు కోళ్ల బిక్షపతి, రాత్నపురం శ్రీశైలం, అద్వకేట్ విజయ్ భాస్కర్ రెడ్డి, మహిళా మోర్చ జిల్లా అధ్యక్షురాలు లావణ్య, వైజయంతి, ఉడుత భాస్కర, కానుకుంట్ల రమేష్, పోతంశెట్టి సుధాకర్, ముత్తు నగేష్, శివ, మహేష్, ఆకుతోట రామకృష్ణ, సత్యవతి,, కిషన్ జీ,కృష్ణ చారి, రామకృష్ణ,ఉషా కిరణ్, ఉపేందర్, కోల్లోజు సతీష్, సంతోష్, దిలీప్, వలిగొండ మండలం బిజెపి అధ్యక్షుడు నాగేల్లి సుధాకర్ నాయకులు పోలు నాగయ్య, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల మచ్చ గిరి, మారోజు అనిల్ కుమార్, డోగి పర్తి సంతోష్, మాటూరి శివ, పాతకోట నరేష్, మల్లేశం తదితరులుపాల్గొన్నారు.

## పలు గ్రామాల నుండి బిజేపి పార్టీలో చేరికలు


బిజేపి పార్టీలో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

**సంస్థాన్ నారాయణపురం,నవంబర్ 10, మనం న్యూస్ :** మండలంలోని నారాయణపురం, గుజ్జ, కడపగండితండా, బోటిమిదితండా గ్రామాల నుండి పలు పార్టీలకు చెందిన కార్యకర్తలు శుక్రవారం మునుగోడు నియోజక వర్గ బిజేపి పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి చలమల్ల కృష్ణారెడ్డి ఆద్వర్యంలో బిజేపి పార్టీలో చేరారు. ఈ సందర్భంగా చలమల్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ మునుగోడు నియోజక వర్గంలో బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఎమి లేదని ఈ నెల 30న జరిగే ఆసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్, కాంగ్రేస్ తగిన బుద్ధి చెప్పాలని అయన అన్నారు. బిజేపి పార్టీ గెలుపు కోరకు ప్రతి కార్యకర్త పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిజేపి పార్టీ నాయకులు తదితరులు పాల్గోన్నారు.

# తెలంగాణలో బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం సాధిస్తుంది

– అభివృద్ధిని చూసే బీఆర్ఎస్‌లో చేరికలు

– ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి

**గరిడేపల్లి,నవంబర్10,మనంన్యూస్:** తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ హ్యాట్రిక్ విజయం సాధించి అధికారంలోకి వస్తుందని ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు. మండల పరిధిలోని వెలిదండ గ్రామానికి చెందిన వివిధ పార్టీల వారు శుక్రవారం వారి అనుచరులతో కలిసి ఎమ్మెల్యే సైదిరెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారందరికి ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో మళ్ళీ అధికారంలోకి వచ్చేది బీఆర్ఎస్ పార్టీనే అని



హుజూర్‌నగర్‌లో అత్యధిక మెజార్టీతో గెలుస్తామన్నారు. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నాలుగున్నర సంవత్సరం కాలంలో జరిగిన అభివద్ధి మళ్ళీ తనని గెలిపిస్తుందని, అన్నివర్గాల ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తానని నియోజకవర్గ ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీని నెరవేర్చానన్నారు. పార్టీలో చేరిన వారిలో దేశబోయిన కృష్ణయ్య, లింగమ్మ, ఉమ, రవి, నాగేంద్ర, బీఆర్ఎస్ నాయకులు మాజీ మార్కెట్‌కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి, కుక్కడపు గుర్వయ్య, జక్కుల వీరయ్య, నగేష్‌రాథోడ్, బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దళితబంధు పేర కోట్ల రూపాయాలు చేతులు మారాయి



**తుంగతుర్తి నవంబర్ 10 మనం న్యూస్:** బిఆర్ఎస్ పార్టీ ప్రవేశపెట్టిన దళితబంధుపేర నియోజకవర్గంలో కోట్ల రూపాయలు చేతులుమారాయని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేల్ విమర్శించారు. శుక్రవారం తన నామినేషన్‌ను ఎన్నికల రిటర్నింగ్ అధికారికి అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ........ టిఆర్ఎస్ నుండి బిఆర్ఎస్‌గా ముఖ్యమంత్రి కేసిఆర్ తన బొందను తానే తీసుకున్నారని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో 14 ఏండ్లు అలుపెరుగని పోరాటం చేసిన తనకు అడుగడుగున అవమానాలే జరిగాయని, స్థానికేతరుడికి ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఇక్కడి స్థానికులను అవమాన పరిచారని, దళితబంధు తీసుకువచ్చి దళితుల మధ్య అగాధం సృష్టించారని, మోసపూరితమాటలతో దళితుల ఓట్లు కొల్లగొట్టాలని చూస్తున్నారని అన్నారు. అన్ని రకాల అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఎమ్మెల్యేను ఓడించాల్సిన సమయం ఆసన్నమైందని, తాను గ్రామాగ్రామాన పార్టీకి నిస్వార్థంగా పని చేస్తు జెండా గద్దెలు నిర్మించి ప్రజలకు దగ్గరయ్యానని అలాంటి నన్ను మోసం చేశారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తన నిజాయితీ, స్వరాష్ట్రం ఏర్పాటులో ఉద్యమ పోరాట స్ఫూర్తిని, తన సామాజిక వర్గ బలాన్ని గుర్తించి తనకు ఎమ్మెల్యే అభ్యర్థిగా టికెట్‌ను ఇచ్చిందని పేర్కొన్నారు. టికెట్‌ను ప్రకటించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు.

## కోదాడ గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడం ఖాయం



**నడిగూడెం, నవంబర్10(మనం న్యూస్):** మరోసారి కోదాడ గడ్డపై గులాబీ జెండ ఎగరవేయడం ఖాయమని కోదాడ ఎమ్మెల్యే బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బొల్లం మల్లయ్యయాదవ్, మాజీ ఇంఛార్జి శశిధర్‌రెడ్డిలు అన్నారు. శుక్రవారం నడిగూడెం మండలంలోని వల్లపురం, సిరిపురం, నారాయణపురం కాగిత రామచంద్రపురం, వెంకట్రాంపురం గ్రామాలలో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో వారి పాల్గొని మాట్లాడుతూ కోదాడ ఇప్పటి వరకు జరిగిన అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీ వల్లే జరిగిందని ఇకపై కూడా అభివృద్ధి బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమవుతుందని తెలిపారు. కంటి ముందు అభ్యర్థి ఇంటి ముందు అభివృద్ధి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉండే నేను ఎప్పుడూ ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసమే పాటు పడుతున్నానుని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల ప్రకటలో, వ్యానిఫెస్ట్ విడుదలలో ప్రచారంలో ఎట్లైతే ముందు ఉందో రేపు జరిగే ఎన్నికల్లో కూడా విజయం సాధించ డంలో బీఆర్ఎస్ పార్టీ ముందుంటుందని తెలిపారు. ఎన్నికల మెనిఫెస్టోలో పెట్టిన పథకాలన్ని అమలు చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈదయ, మొక్క రామయ్య, నాగేందర్, సురేందర్‌రెడ్డి, పాతకోట్ల నాగేశ్వర్‌రావు, జిల్లా మైనార్టీ నాయకులు ఖలీల్ అహ్మద్, కృష్ణ, దాసరి శ్రీను, బొల్లం శ్రీను, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కేసీఆర్ పాలన తెలంగాణ ప్రజలకు శ్రీరామ రక్ష

– బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.గట్టు శ్రీకాంత్‌రెడ్డి



**మేళ్ళచెర్వు/చింతలపాలెం,నవంబర్10,మనంన్యూస్:** బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిని గెలిపించాలని కోరుతూ మేళ్ళచెర్వు, చింతలపాలెం మండలాలలో జరిగిన ఇంటింటి ప్రచార కార్యక్రమంలో శుక్రవారం బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.గట్టు శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. మేళ్ళచెర్వు మండల కేంద్రంలోని స్వయంభు శంభులింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఆయన మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన శ్రీ రామ రక్ష వంటి దని మళ్ళీ బీఆర్ఎస్ పార్టీని గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో అమలవుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవన్నారు. ప్రజలందరూ పనిచేసే నాయకుడినే గుర్తించి ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నైపుణ్యాలపై శిక్షణ తరగతులు



**సూర్యాపేట టౌన్ నవంబర్ 10 మనం న్యూస్:** తెలంగాణ గిరిజన మహిళా డీగ్రీ కళాశాల విద్యార్థినిలకు ఉద్యోగ నైపుణ్యాలను తెలంగాణ అకాడమీ ఫర్ స్కిల్ అండ్ నాలెడ్జ్ పై శిక్షణ తరగతులను శుక్రవారం నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ ఎస్ సునీల తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... చదువు అనంతరం ఉద్యోగం ఎలా సాధించాలి, ఏఏ విషయాలపై అవగాహన కలిగి ఉండాలి, త్వరగా ఉన్నత శిఖరాలు అధిరోహించడం ఎలా అనే విషయాలపై విద్యార్థులు విద్యార్థి దశ నుంచే అవగాహనతో ఉండాలని పేర్కొన్నారు. ఉన్నత లక్ష్యాలను ఎంచుకుని ప్రయత్నించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ అరుణ, హెచ్‌ఓడి బి రమ్య, సునీత, టాస్క్ సమన్వయకర్త రాధిక, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలి

– వార్డుల్లో ఇంటింటి ప్రచారం చేస్తున్న నాయకులు





**హుజూర్‌నగర్,నవంబర్10,మనంన్యూస్:** పట్టణంలోని పలు వార్డులలో, బూత్‌లలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఎంపీ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీ భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు ఇంఛార్జులు మాట్లాడుతూ... తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఎన్నికల హామీలు 6గ్యారెంటీ పథకాలు 100శాతం అమలు చేస్తామన్నారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. 221వ బూత్‌లో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఆదెర్ల శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో, 223బూత్‌లో ఎండీ. అజీజ్‌పాషా, ఎస్‌కే. మోయిన్, అజ్జు, చెక్కరాల లక్ష్మణ్, భాషా, నాగమణి, స్వాతి, వీరబాబు, నుర్జహాన్, 218బూత్‌లో బంటు సైదులు ఆధ్వర్యంలో, 229బూత్‌లో కోలపూడి యోహాన్, రామకృష్ణ, దుగ్గి సైదులు, కాంతయ్య, వేముల నరేష్, 210బూత్‌లో యడ్ల విజయ్‌ల ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ ముఖ్యనాయకులు తన్నీరు మల్లిఖార్జున్, అరుణ్‌కుమార్‌దేశ్‌ముఖ్, సాముల శివారెడ్డి, గల్లా వెంకటేశ్వర్లు, ఎస్‌కే. ముస్తఫ, కుక్కడపు మహేష్, ఉద్దండు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల పక్షాన పోరాడే వారిని గెలిపించాలి

– యువత మహిళల సమస్యలపై పోరాడుతా

– సీపీఎం ఎమ్మెల్యే అభ్యర్థి మల్లు లక్ష్మి

**హుజూర్‌నగర్,నవంబర్10,మనంన్యూస్:** ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఏజెండాగా పనిచేస్తూ నిరంతరం ప్రజల మధ్య ఉండే మీ బిడ్డగా నను ఆశీర్వధించి గెలిపించాలని సీపీఎం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న మల్లు లక్ష్మి అన్నారు. శుక్రవారం తహశీల్దార్ కార్యాలయంలో సీపీఎం పార్టీ తరుపున ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లు లక్ష్మి నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం హుజూర్‌నగర్ పట్టణంలో పార్టీ శ్రేణులతో రోడ్డు షో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ.... కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ మతోన్మాధ పార్టీని, ప్రజా వ్యతిరేఖ విధానాలను అవలంభిస్తున్న పార్టీలను ఈ ఎన్నికల్లో ఓడించాలన్నారు. మల్లు స్వరాజ్యం, చాకలి ఐలమ్మ స్ఫూర్తితో సీపీఎం అభ్యర్థిగా పోటీలో ఉంటున్నానని నన్ను ఎమ్మెల్యేగా గెలిపిస్తే నియోజకవర్గంలో ఉన్న పరిశ్రమల్లో స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పిస్తానని గ్రామాల్లో అంతర్గాత రహదారులు, పట్టణాల్లో రింగ్‌రోడ్డులు, మహిళల, రైతాంగ



సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. నిరుపేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ఇండ్లు లేని వారికి ఇంటిస్థలం, గృహనిర్మాణంకు ఆర్థికసాయం అందేలా పోరాడాతా అన్నారు. అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆశీర్వధించి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. ఈకార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యులు మల్లంపల్లి సారయ్య, పుణ్యవతి, నాగారపు పాండు, పల్లె వెంకట్‌రెడ్డి, దుగ్గి బ్రహ్మం, పాండునాయక్, వట్టేపు సైదులు, అనంత ప్రకాష్, పారెపల్లి శేఖర్‌రావు, పోషనబోయిన హుస్సేన్, శీలం శ్రీను, కార్యకర్తలు పాల్గొన్నారు.

## త్రిపుర గవర్నర్ ఇంద్రసేనారెడ్డి ఓఎస్డీగా నరసింహులు



**భువనగిరి, నవంబర్ 10 (మనం న్యూస్):** త్రిపుర గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ (ఓఎస్డీ)గా జీ నర్సింహులు నియమితులయ్యారు. యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లికి చెందిన చంద్రయ్య సత్తమ్మల కుమారుడు జీ నర్సింహులు ఇంద్రసేనా రెడ్డి వెంట గత పాతికేళ్లుగా సహాయకుడిగా ఉంటున్నారు. బీజెపీ రాష్ట్ర అధ్యక్షుడిగా, శాసనసభ్యుడిగా, ఇలా పలు హోదాల్లో ఇంద్రసేనా రెడ్డి ఉన్నప్పుడు జీ నర్సింహులు ఆయన సహాయకుడిగా కొనసాగారు. గ్రామంలో అందరికీ అవసరమైన సహాయం చేయడం ద్వారా గ్రామస్థుల మన్ననలు పొందిన నర్సింహులు సౌమ్యుడిగా, అందరికీ తలలో నాలుకలా ఉంటూ మంచి పేరు తెచ్చుకున్నారు. శుక్రవారం గవర్నర్ కు ఓఎస్డీ గా నియమితులు కావడంపై గ్రామస్థులు మరియు, స్నేహితులు ఆయనను అభినందిస్తున్నారు.

## జన సంద్రోహం నడుమ బీఎస్పీ అభ్యర్థి పిల్లుట్ల శ్రీనివాస్ నామినేషన్



**కోదాడ,నవంబర్ 06మనం న్యూస్:** భారీ జన సంద్రోహం నడుమ పట్టణ విధులలో ర్యాలీగా బహుజన సమాజ్ పార్టీ తరఫున పిల్లుట్ల శ్రీనివాస్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా పిల్లుట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో అవినీతి రాజకీయాలకు కుటుంబ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెడతామని అన్నారు. బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో కోదాడలో నీలి జెండా ఎగరవేస్తానని అన్నారు. నా నామినేషన్ కి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. నా గుర్తు ఏనుగు గుర్తు కావున నాయకులు కార్యకర్తలు ఏనుగు గుర్తుకు ఓటు వేసి అధికార ప్రతిపక్ష పార్టీలకు దీటుగా నన్ను గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీఎస్పీ సూర్యపేట జిల్లా అధ్యక్షులు కొండ భీమయ్యగౌడ్ చెడపకు రవి టి బాబురావు ,కోదాడ నియోజకవర్గ బీఎస్పీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మోహన్ నాయక్



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ ఉద్యోగి నవ వధూవరులు రమావత్ బాలాజీ నాయక్ అనిత ల వివాహ రిసెప్షన్ లో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన ఆల్ ఇండియా బంజారా సేవా సంఘం సాగర్ పట్టణ అధ్యక్షుడు రమావత్ మోహన్ నాయక్ ఈ వేడుకలో వీరి వెంట నందికొండ కౌన్సిలర్లు ఇర్ల రామకృష్ణ,రమేష్ జి,మంగతా ఆదాస్ విక్రమ్, ఏఐబిఎస్ఎస్ రాష్ట్ర నాయకులు చంద్రమౌళి నాయక్,టికే ప్రకాష్, శివ కుమార్, బాలాజీ నాయక్ మంచ్యా నాయక్,శివ నాయక్ మున్సిపాలిటీ సిబ్బంది నిరంజన్, తాహెర్,రమేష్,రామారావు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ బిఆర్ఎస్ రెండు ఒకటే

### – కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖర్



**కోదాడ,నవంబర్ 10మనం న్యూస్:** కోదాడ నియోజకవర్గంలో గెలిచిన తర్వాత కాంగ్రెస్ నాయకులు స్థానికంగా ఉండరు,టీఆర్ఎస్ నాయకులు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నారు రెండిటికి ప్రత్యమైన పార్టీ బిజెపి ఒకటే అని కేంద్ర మంత్రి రాజీవ్ చంద్రశేఖరన్ అన్నారు శుక్రవారం కోదాడ పట్టణ పెరిక హాస్టల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు పరిసర ప్రాంతాల్లో అనేక సిమెంట్ ఫ్యాక్టరీలు ఉన్న స్థానికులకు ఉద్యోగ అవకాశాలు లేవని కల్పించలేదని ఆయన విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ ఏర్పాటు చేస్తామని తద్వారా అనేకమంది నిరుద్యోగులకు ఉద్యోగ భృతి కల్పించేందుకు ఉపయోగపడుతుందని ఆయన హామీ ఇచ్చారు. కర్ణాటక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన గ్యారంటీ హామీలను నిలబెట్టుకోవడం లేదని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. దేశవ్యాప్తంగా కరోనా విపత్కర పరిస్థితులలో దేశవ్యాప్తంగా అందరికీ ఉచితంగా కరోనా మందు అందించిన ఘనత బిజెపిది అని ఆయన అన్నారు.కోదాడ పట్టణంలో వంద పడకల ఆసుపత్రి ఏర్పాటలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య పూర్తిగా విఫలమయ్యారని ప్రతి ఒక్కరు కూడా ఆలోచించి బలమైన బీజేపీ పార్టీ బలపరుస్తున్న జనసేన నాయకులు మేకల సతీష్ రెడ్డిని ప్రజలు ఆదరించి గెలిపించాలని కోరారు.:భారీ జన సంద్రోహం నడుమ పట్టణ విధులలో ర్యాలీగా జనసేన పార్టీ నేత ఎన్డీఏ తరఫున మేకల సతీష్ రెడ్డి నామినేషన్ దాఖలు చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు బొబ్బ భాగ్యరెడ్డి,ఎన్డీఏ అభ్యర్థి మేకల సతీష్ రెడ్డి,అసెంబ్లీ కన్వీనర్ కనగాల నారాయణ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఓర్సు వేలంగి రాజు, కనగాల వెంకటరామయ్య,బొలిశెట్టి కృష్ణయ్య, నూనె సులోచన, కోటకొమ్ముల భాగ్యమ్మ,సాతులూరి హనుమంతరావు బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా గెలిపించండి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి పనిచేస్తా..

### – సిపిఎం ఎమ్మెల్యే అభ్యర్థి కొండమడుగు నరసింహ

**వలిగొండ, నవంబర్ 10 (మనం న్యూస్) :** భువనగిరి నియోజకవర్గానికి సిపిఎం నుండి ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు ఓట్లు వేసి ఎమ్మెల్యేగా గెలిపించాలని కొండమడుగు నరసింహ ప్రజలను విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పులిగిల్ల గ్రామంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించిన అనంతరం ఇల్లు ఇల్లు తిరుగుతూ ఓటర్లను కలిసి తన యొక్క సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. పులిగిల్లలో ప్రచారం ప్రారంభించి అక్కడి నుండి కెర్చిపల్లి, వీర్ల గడ్డ, మొగిలిపాక, తుర్కపల్లి, గ్రామాల్లో జరిగిన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యే గా ఉన్న పైళ్ల శేఖర్ రెడ్డికి రెండు దఫాలుగా అవకాశం ఇస్తే స్థానికంగా ఉండకుండా హైదరాబాదులో ఉంటూ ప్రజా సమస్యలను పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. ప్రజలకు ఏదైనా సమస్య వస్తే హైదరాబాద్‌కు ఎమ్మెల్యే వద్దకు ప్రజలు వెళ్లాల్సిన దుస్థితి వచ్చిందని, తనకు అవకాశం కల్పిస్తే భువనగిరిని కేంద్రంగా చేసుకొని నిరంతరం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం నియోజకవర్గమంతా తిరుగుతూ పని చేస్తానని అన్నారు. స్థానికంగా ఉన్న ఎమ్మెల్యే పది సంవత్సరాలు గడుస్తున్న బునాది గాని కాలువను



పూర్తిచేసి వలిగొండ మండల పరిధిలోని సుమారు 15 గ్రామాలకు సాగునీరు అందించేం దుకు కృషి చేస్తానని, అవసరమైతే ప్రభుత్వంతో ప్రజల్ని సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం నిర్వహిస్తామని అన్నారు. భువనగిరి నియోజకవర్గ కేంద్రంలో కనీసం డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయలేని ఎమ్మెల్యే పనితీరును ప్రజలు అర్థం చేసుకోవాలని కోరారు. ప్రజలకిచ్చిన అనేక హామీలు విస్మరించారని దళిత బందును, గృహలక్ష్మి, బీసీ లోన్స్ ను వారి పార్టీ కార్యకర్తల పథకాలుగా మార్చారని వారందరినీ మోసం చేసారని విమర్శించారు. ఎన్నికలు రాగానే డబ్బుల్ని వెదజల్లి ప్రజల ఓట్లను కొల్లగొట్టుకొని తిరిగి ఐదు సంవత్సరాల వరకు ప్రజా సమస్యలను పట్టించుకోని నాయకులకు అందరికీ బుద్ధి చెప్పి నిరంతరం ప్రజా సమస్యలపై, వ్యవసాయ కూలీల సమస్యలపై, కార్మికుల సమస్యలపై పోరాడుతున్న సిపిఎం అభ్యర్థిగా మీ ముందుకు వచ్చిన నాకు ఈనెల 30వ తేదీన జరిగే ఎన్నికల్లో మీ యొక్క అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని ఓటర్లను కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఎం జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ప్రజల కోసం పనిచేసే సిపిఎం అభ్యర్థిని గెలిపించడం ద్వారా ఈ ప్రాంతం అభివృద్ధి చెందే అవకాశం ఉందని అందుకే సిపిఎం అభ్యర్థి కొండమడుగు నరసింహ కు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు గౌడ్, మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, పులిగిల్ల మాజీ సర్పంచ్ సిపిఎం సీనియర్ నాయకులు కొమ్మిడి లక్ష్మారెడ్డి, సిపిఎం సీనియర్ నాయకులు కళ్లెం సుదర్శన్ రెడ్డి, సిపిఎం మండల కార్యదర్శివర్గ సభ్యులు మెరుగు వెంకటేశం, మండల కమిటీ సభ్యులు వాకిటి వెంకటరెడ్డి, బుగ్గ చంద్రమౌళి, కందడి సత్తిరెడ్డి, మొగిలిపాక గోపాల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి వేముల నాగరాజు, సిపిఎం శాఖ కార్యదర్శులు దయ్యాల సత్య రాములు, వెల్మకన్నె బాలరాజు, గుండేపూరి నర్సింహ, నాయకులు మారబోయిన నర్సింహ, దొడ్డి బిక్షపతి, దేశపాక రవి, వేముల చంద్రయ్య, వేముల అమరెందర్, వరికుప్పల యాదయ్య, బొడ్డు రాములు, వేముల ఆనంద్, పలుసం స్వామి, రాధారపు మల్లేశం, సల్లా ఐలయ్య, సంజీవరెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి, వడ్డేమని మధు, వేముల ముత్తయ్య, వేముల జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శేఖర్ రెడ్డిని గెలిపించాలని ఆయన సతీమణి వనితరెడ్డి ప్రచారం

**వలిగొండ, నవంబర్ 10 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ అభ్యర్థి పైల శేఖర్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఆయన సతీమణి పైల వనిత రెడ్డి శుక్రవారం వలిగొండ మండలంలోని నాగారం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శేఖర్‌రెడ్డి ద్వారానే ఈ ప్రాంతం అభివృద్ధి చెందిందని మూడోసారి కూడా మరో అవకాశం ఇచ్చి గెలిపించాలని ఆమె ఓటర్లను కోరారు. ఏ ఆపద వచ్చిన ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్న శేఖర్‌రెడ్డిని ఈసారి మళ్లీ గెలిపిస్తే నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా తీర్చి దిద్దుతాడని ఆమె అన్నారు. ఇప్పటికే వలిగొండ మండలంలో సీసీ రోడ్లు అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు నిర్మించడం జరిగిందని, ఏ ప్రభుత్వ హయాంలో చేయని అభివృద్ధి పనులను శేఖర్ రెడ్డి చేసి చూపిస్తున్నాడని, మరోసారి



అన్ని వర్గాల ప్రజలు ఆదరించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ జిల్లా నాయకులు మొగుళ్ళ శ్రీనివాస్, నాయకులు కొంపెల్లి సత్తయ్య పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలన్నీ దివ్యాంగులకు క్షమాపణ చెప్పాలి


## – రాష్ట్ర అధ్యక్షుడు తలారి శంకర్





**హాలియా నవంబర్ 10 (మనం న్యూస్):** తెలంగాణలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రాజకీయ పార్టీలన్నీ సీట్లు కేటాయించనందుకు దివ్యాగుంల కు క్షమాపణ చెప్పి దివ్యాంగులను ఓట్ల అడగాలని అలాగే దివ్యాంగుల రాజకీయ డిక్లరేషన్ ప్రకటించాలని దివ్యాంగుల యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు తలారి శంకర్ డిమాండ్ చేశారు శుక్రవారం నాడు హాలియా పట్టణ కేంద్రము లో జరిగిన ఆ సంఘం నాగార్జునసాగర్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షుడు తలారి శంకర్ హాజరై ఈ సందర్భంగా మాట్లాడుతూ:75ఏళ్ళ స్వసంత్ర భారతదేశంలో దివ్యాంగులను కేవలం పింఛను కే పరిమితం చేసి రాజకీయ పార్టీలు ఓట్లు దండుకుంటున్నాయిని తెలియపరిచారు రాజకీయ పార్టీలన్నీ జెండాలు మోయడానికి దివ్యాంగులను ఉపయోగించుకుం టున్నారు తప్ప దివ్యాంగులకు ఆయా రాజకీయ పార్టీలు చేసిందేమీ లేదని గుర్తు చేశారు రాష్ట్రంలో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో దివ్యాగుంల కు ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లను కేటాయించకపోవడం అన్యాయమన్నారు దివ్యాంగులకు అసెంబ్లీ ఎన్నికల్లో సీట్లు ఇవ్వనందుకు తెలంగాణ రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలన్నీ దివ్యాంగుల జాతికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు దివ్యాంగులకు వచ్చే ఎన్నికల్లో సీట్లను ఇవ్వకుండా మోసం చేసిన పార్టీలను ఓడిస్తామని హెచ్చరించారు దివ్యాంగులకు అసెంబ్లీ సీట్లు ఇవ్వకుండా అన్యాయం చేసిన పార్టీలు ఏ మొహం పెట్టుకొని దివ్యాంగులను ఓట్లు అడుగుతారని ప్రశ్నించారు దివ్యాంగుల తలరాతలు మారాలంటే దివ్యాగులంతా రాజ్యాధికార సాధనే లక్ష్యంగా ఉద్యమించాలని తెలియజేశారు దివ్యాంగులంతా ఐకంగా ఉండి రాజ్యాధికారం సాధించుకోవాలన్నారు దివ్యాంగుల రాజకీయ డెక్లరేషన్ పై రాష్ట్రంలో ఉన్న రాజకీయ పార్టీలు సృష్టత ఇవ్వకపోవడం పట్ల రాజకీయ పార్టీల పై ఆయన తీవ్రంగా ఖండించారు దివ్యాంగులను విస్మరించిన పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించి దివ్యాంగుల సత్తా చూపిస్తామన్నారు దివ్యాంగుల యువజన సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి బాలకృష్ణ యాదవ్ మాట్లాడుతూ– దివ్యాంగుల హక్కుల సాధనకై త్వరలో దివ్యాంగుల యువజన సంఘం పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందని తెలియజేస్తూ దివ్యాంగుల జాతి కొరకు జరిగే ఈ పోరాటంలో దివ్యాగులంతా భాగస్వాములు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి బాలకృష్ణ యాదవ్ నాగార్జునసాగర్ నియోజకవర్గ అధ్యక్షుడు కృష్ణ ఆరు మండలాల నాయకులు ఖాసిం సిద్దావలి సైదులు బ్రహ్మం నాగరాజు లక్ష్మి వాలి ఎల్లమ్మ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 14న మండల సర్వసభ్య సమావేశం



**చింతపల్లి నవంబర్ 10 (మనం న్యూస్):** చింతపల్లి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కొండూరు భవాని పవన్ కుమార్ అధ్యక్షతన ఈనెల 14న నిర్వహించే మండల సర్వసభ్య సమావేశంలో 20 శాఖల సంబంధించి అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీడీవో రాజు తెలిపారు. శుక్రవారం చింతపల్లి మండల ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాలలో నెలకొన్న సమస్యలు అన్నిటిని పరిష్కరించేందుకు సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

## – ప్రారంభించిన నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు జి ఇందిర స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షురాలు




**మనం న్యూస్ నాంపల్లి** నాంపల్లి మండల కేంద్రం లోని వ్యవసాయ మార్కెట్ యార్డ్ నందు శుక్రవారం వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించిన నాంపల్లి మండల సమైక్య అధ్యక్షురాలు జి ఇందిర స్త్రీ నిధి తెలంగాణ రాష్ట్రం అధ్యక్షురాలు రెబ్బల కట్ చేసి ప్రారంభించారు అనంతరం పత్రికా విలేకరులతో ఆమె మాట్లాడుతూ ఏ గ్రేడ్ ధాన్యం క్వింటాలకు రూ 2203 కామన్ గ్రేట్ రూ 2183 ప్రభుత్వం మద్దతు ధర నిర్ణయించడం జరిగిందని ఆమె అన్నారు రైతు కలలోనే వరి ధాన్యాన్ని ఆరబెట్టుకొని తీసుకురావా లన్నారు మట్టి పెల్లలు తాలు లేకుండా చూసుకోవాలన్నారు తేమ 17 శాతం లోపు ఉన్న వరి ధాన్యాన్ని తీసుకుంటాం అన్నారు రైతులు సీరియల్ ప్రకారం వారి పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు బ్యాంక్ అకౌంట్ తీసుకోవచ్చు రిజిస్ట్రేషన్ చేయించుకోగలరు ఒక ఎకరాకు 32 క్వింటాలు వరి ధాన్యం కొనుగోలు చేస్తామన్నారు ఈ కార్యక్రమంలో నాంపల్లి మండల ఏపిఎం సత్యనారాయణ, సీసీ నాగమణి సత్యం, సావిత్రి ,శ్రీశైలం. కమిటీ మెంబర్స్, యాదమ్మ ,భవాని, చంద్రకళ ,ముత్తమ్మ రైతులు సత్యం, శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్రావు సమక్షంలో కాంగ్రెస్‌లో చేరిన కాళిదాసు వెంకటరత్నం,పులి నవీన్



**కోదాడ,నవంబర్ 10మనం న్యూస్:**కాంగ్రెస్ పార్టీలో చేరిన అందరికీ సముచిత స్థానం ఉంటుందని ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే చందర్రావులు అన్నారు.పట్టణ పరిధిలోని బిఆర్ఎస్ నాయకులు కాళిదాసు వెంకటరత్నం,పులి నవీను బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే అభ్యర్థి ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరినారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు బిఆర్ఎస్ పార్టీ నియంతృత్వ విధానా లకు విసిగిపోయి నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు.కోదాడ నియోజ కవర్గంలో ఏ ఎమ్మెల్యేల మీద అవినీతి మరకలేదు కానీ ఒక్కసారి ఎమ్మెల్యే అయి నియోజకవర్గ మొత్తం దోచుకున్నాడు.20,28 వార్డులలో విశేష సేవలు అందించిన కాళిదాసు వెంకటరత్నం,పులి నవీన్ బిఆర్ఎస్ పార్టీ వీడి కాంగ్రెస్‌లో చేరుతున్నందుకు వారికి ప్రత్యేక ధన్యవాదాలు అని అన్నారు.త్వరలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ 75 స్థానాలతో అధికారం లోకి వస్తుందని తెలంగాణ ప్రజలకు మంచి రోజులు రానున్నాయి అన్నారు.మాజీ ఎమ్మెల్యే చందర్రావు మాట్లాడుతూ సాండ్,ల్యాండు, మైన్స్,వైన్ లలో అవినీతికి పాల్పడి దొరికినంత దోచుకున్నాడని అన్నారు.అనంతరం కాళిదాస్ వెంకటరత్నం మాట్లాడుతూ కోదాడ నియోజకవ ర్గంలో బీసీ నాయకుడు అని చెప్పుకొని ఓట్లు వేయించుకొని బీసీలనే అనేక రకాల ఇబ్బందులకు గురిచేస్తున్నాడు అటువంటి ఎమ్మెల్యేను కోదాడ నియోజకవర్గంలో చిత్తుచిత్తుగా ఓడించి ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిని 50 వేల మెజార్టీతో గెలిపించాలని అన్నారు. పట్టణంలోని 20 28 వార్డులలో 250 కుటుంబాలకు పైగా మా ఆధ్వర్యంలో చేరినారు వారికి ఎల్లవేళలా రుణపడి ఉంటానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎర్నేని వెంకటరత్నం బాబు, ముత్తవ రపు పాండురంగారావు,,బుర్ర సుధారాణి పుల్లారెడ్డి, ఒంటి పులి వెంకటేశు,కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి,గరినే కోటేశ్వరరావు,కారుమంచి రాజు చల్లా సూరి, అన్నపరెడ్డి శ్రీనివాస్,ఒంటిపులి తిరపయ్య, చల్లా ఉపేంద్ర, గోపి,రమేష్,వెంకటేష్,వార్డు మహిళా అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

# మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన విద్యార్థి ఉద్యమ నేత నూనె సురేష్



**మనం న్యూస్ నాంపల్లి** విద్యార్థుల రాజకీయ పార్టీ మునుగోడు ఎమ్మెల్యే అభ్యర్థిగా నూనె సురేష్ శుక్రవారం నాడు చండూర్ లో ఎన్నికల రిటర్నింగ్ అధికారికి నామినేషన్ పత్రాలు దాఖలు చేయటం జరిగింది. ఈ సందర్భంగా నూనె సురేష్ మాట్లాడుతూ.. దళిత నిరుపేద సామాన్య కుటుంబంలో జన్మించి, డిగ్రీ,లా ఉన్నతమైన విద్యను అభ్య సించటం జరిగిందన్నారు. గత దశాబ్ద కాలం క్రితం నుంచి విద్యార్థి, నిరుద్యోగ, ప్రజా సమస్యలు పరిష్కారం కోసం ఉద్యమాలు చేసిన అనుభవం ఉందన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు కల్పించాలని, ఉచిత విద్య, వైద్యం ప్రజలకు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. శివన్నగూడం ప్రాజెక్టు పనులు త్వరగా పూర్తి చేసి, రైతులకు వ్యవసాయ సాగు నీరు అందించాల్సిన అవసరం ఉందన్నారు. అమరవీరుల స్ఫూర్తితో నిరంతరం మునుగోడు నియోజకవర్గం అభివృద్ధి కోసం పని చేస్తానని చెప్పారు. నామినేషన్ లికార్యక్రమంలో గుండమల్ల వెంకటేశ్వర్లు,శంకర్ ,శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ మాతృమూర్తి నోముల లక్ష్మి ఇంటింటి ప్రచారం





**త్రిపురారం నవంబర్ 10 మనం న్యూస్:**త్రిపురారం మండలం దుగ్గెపల్లి జి.అన్నారం గ్రామాలలో ట్రై కార్ చైర్మన్ ఇస్లావత్ రాంచందర్ నాయక్ బిఆర్ఎస్ అభ్యర్థి నోముల భగత్ మాతృమూర్తి నోముల లక్ష్మి ఇంటింటి ప్రచారం ప్రచారంలో పాల్గొన్నవారు. నిడమనూరు వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మార్ల చంద్రారెడ్డి,బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బోనుతుల నరేందర్, కామర్ల జానయ్య, శ్రీనివాస్ రెడ్డి,దశరథ, మల్లేష్, రవి, శంకర్, నాగయ్య, వెంకటయ్య,గ్రామంలో కార్యకర్తలు మహిళలు పాల్గొన్నారు.

# గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ప్రచారం



**త్రిపురారం నవంబర్ 10 మనం న్యూస్:** గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల ప్రచారం చేయడం జరిగింది. త్రిపురారం మండలం ఈ రోజు త్రిపురారం మండలం లో మటూర్ గ్రామపంచాయతిలో గడపగడప కు కాంగ్రెస్ పార్టీ 6 గ్యారంటీ కార్డ్ గురించి ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో నల్లగొండ జిల్లా డిసిసి మహిళ అధ్యక్షురాలు గోపగాని మాధవి, త్రిపురారం జడ్పిటిసి భారతి భాస్కర్ నాయక్, త్రిపురారం మండల మహిళ అధ్యక్షురాలు ధనావత్ పద్మ, నల్లగొండ జిల్లా సెక్రటరీ SK జాను, త్రిపురారం మండల ST సేల్ అధ్యక్షులు వెంకట్రాం నాయక్ మటూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ పాండు నాయక్ మరియు గ్రామ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఇంటింటికి ప్రచారంలో నోముల భవాని



**త్రిపురారం నవంబర్ 10 మనం న్యూస్:** త్రిపురారం మండలం కాపువారి గూడెం గ్రామంలో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న బి ఆర్ ఎస్ అభ్యర్థి నోముల భగత్ సతీమణి నోముల భవాని మహిళ నాయకులు మాధ ధనలక్ష్మి, వెంకటేశ్వర్లు గౌడ్, చింతల నాగమణి, పడిశల చంద్రకళ, చెవుల వినోద గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటికి ప్రచారం



**త్రిపురారం నవంబర్ 10 మనం న్యూస్:** త్రిపురారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు జై వీరారెడ్డి గెలుపు కోసం ప్రతి ఒక్కరు ఓటర్ హస్తం జై వీరారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని తద్వారా జరగబోయే నియోజకవర్గ అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాము%శీ% కావాలని త్రిపురారం మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిలుముల శీను కోరారు. ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ ఆరోగ్యారెంటీలను ప్రజలకి తెలియజేస్తూ ఓటు వేయాలని కోరారు. అందులో పాల్గొన్నవారు. కో ఆప్షన్ సభ్యులు షేక్ హుస్సేన్, టౌన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పడిశాల నాగరాజు, శ్యాంసుందర్ రెడ్డి, రవి, షేక్ జాంగిర్,పాష, అజయ్, వెంకన్న, నరేందర్ సైదులు నరేష్ చిలుమల అనురాధ, మల్లయ్య, సంజీన్ తదితరులు పాల్గొన్నారు.

## హస్తం గుర్తుకు ఓటు వేసి వేముల వీరేశంను అధిక మెజార్టీతో గెలిపించాలి:జనగాం రవీందర్ గౌడ్



**చిట్యాల, నవంబర్ 10(మనం న్యూస్):** చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో సర్పంచ్ జనగాం రవీందర్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి హస్తం గుర్తుకు ఓటు వేసి కాంగ్రెస్ పార్టీ నకిరేకల్ శాసనసభ అభ్యర్థి వేముల వీరేశం ను అధిక మెజార్టీతో గెలిపించాలని, నినాదాలు ఇస్తూ కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు సంక్షేమ పథకాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చికిలం మెట్ల సైదులు, గ్రామ ఉపసర్పంచ్ పామునుగుల్ల అంజయ్య గౌడ్, వార్డ్ మెంబర్స్ ఏరుకొండ నరసింహ, గట్టోజు గిరిబాబు,చెరుకుపల్లి రమేష్ మరియు పామునుగుల బుచ్చి రాములు, నకిరేకంటి అంజయ్య, కుబిరెడ్డి వెంకట్రెడ్డి, కొండే మల్లయ్య, పామునుగుల్ల మారేష్,జోగు సురేష్, నక్క యాదగిరి, దోసపాటి శంకర్, జనగాం శ్రీనివాస్, నక్క సైదులు, అక్కెనపల్లి ఆనంద్, జోగు లింగస్వామి, జనగాం శేఖర్, చికిలం నాగరాజు, నగరికంటి శేఖర్,పాలకూరి అంజయ్య, కొమ్మనపల్లి అంజయ్య,పామునుగుల శివ, దొడ్డి రవి, జోగు నాగేష్, జోగు కృష్ణ, ఎర్పుల అనిల్, నల్లవెల్లి సురేష్, నల్లవెల్లి శ్రీరామ్,చెరుకుపల్లి సుమన్,దొడ్డి కోటేష్,జంపాల వినయ్,షేక్ నజీర్, మరియు ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో ఎమ్మెల్యే పైళ్ల గెలుపు తథ్యం...

**-మత్స్యాద్రికి పాదయాత్ర నిర్వహించిన ఏజేఆర్...**

**- పాదయాత్రకు మద్దతు తెలిపిన పైళ్ల వనిత రెడ్డి...**

**వలిగొండ, నవంబర్ 10 (మనం న్యూస్):** మత్స్యగిరి లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో భువనగిరి ఎమ్మెల్యేగా పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపు తథ్యమని బిఆర్ఎస్ జిల్లా నాయకుడు ఎలిమినేటి జంగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని తన స్వగ్రామమైన పహిల్వాన్ పురం గ్రామం నుండి ఎలిమినేటి



జంగారెడ్డి మత్స్యాద్రి వరకు పాదయాత్ర నిర్వహించారు. పాదయాత్ర సందర్భంగా వలిగొండ మండల కేంద్రంలో ఆయనను బిఆర్ఎస్ నాయకులు గజమాలతో సన్మానించి ఘన స్వాగతం పలుకగా మండల కేంద్రంలో పాదయాత్రకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి సతీమణి పైళ్ల వనిత రెడ్డి మద్దతు తెలిపి పాదయాత్రలో పాల్గొన్నారు. పాదయాత్ర ముగించిన అనంతరం మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వంతోనేరాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, భువనగిరి అభివృద్ధి పైళ్ల శేఖర్ రెడ్డి గెలుపుతోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ టీఎస్ ముఖ్య కార్యకర్తల సమావేశం

**ఆత్మకూర్(ఎం), నవంబర్ 10(మనం న్యూస్) :** యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ టిఎడస్ ముఖ్య కార్యకర్తల సమావేశం ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జి కనగళ్ల రమేష్ మాల్యా ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కోడెల రమేష్ మాదిగ, జిల్లా ఇన్చార్జ్ రాష్ట్ర కార్యదర్శి రంగాపురం స్వామి మాదిగ, జిల్లా అధికార ప్రతినిధి మహేష్ లు హాజరై మాట్లాడుతూ నవంబర్ 5వ తారీఖు మాదిగల యుద్ధభేరి ఇందిరా పార్కు నందు జరిగిన సమావేశంలో ఎమ్మార్పీఎస్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ బేషరతుగా బిఆర్ఎస్ పార్టీ కి మద్దతు ఇస్తున్నామని ప్రకటించారు. దాన్ని అనుసరించి యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ 8 నవంబర్ 2023 రోజున తుర్కపల్లి మండల కేంద్రంలో ఆలేరు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థికి పూర్తి మద్దతు ప్రకటించడం జరిగింది. కానీ వంగపెల్లి శ్రీనివాస్ సోయి తప్పి ఆయన ప్రకటించిన విషయం మరచి సంఘ నాయకులను అయినా మాపై ఆయన తప్పుడు ప్రచారం చేస్తూ గత పది సంవత్సరాలుగా జాతి కోసం ఎలాంటి లాభాపేక్ష లేకుండా నిజాయితీగా నిరంతరం పోరాటం చేస్తున్న మమ్మల్ని సంఘవిద్రోహ శక్తులుగా చిత్రీకరిస్తూ వంగపెల్లి శ్రీనివాస్ సంఘవిద్రోహ శక్తులు ఎవరో, మాదిగ జాతి ద్రోహులు ఎవరో ఆలేరు నియోజకవర్గ ప్రజలకు తెలుసు, నీకు దమ్ము ధైర్యం ఉంటే లక్ష్మీ నరసింహస్వామి సాక్షిగా బహిరంగ చర్చకు సిద్ధమెనా



అని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బీర్లపాక నాగరాజు, ప్రధాన కార్యదర్శి బోట్ల శ్రీనివాస్, సైన్యం స్వామి, గుర్రం మహేందర్, వెల్మజాల యాదయ్య, జేరిపోతుల గిరి, కొంపెల్లి వెంకట్, అశోక్, నారాయణ, వంగపల్లి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## శేపూరి రవీందర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీలోకి చేరికలు



**చిట్యాల, నవంబర్ 10(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపల్ ఒకటవ వార్డు కౌన్సిలర్ బిఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు శేపూరి రవీందర్ ఆధ్వర్యం లో వివిధ పార్టీల నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరికలు జరిగినవి. ఇట్టి కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆదిమల్లయ్య, మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, పట్టణ పార్టీ అధ్యక్షులు పొన్నం లక్ష్మయ్య, మెండే సైదులు, వనమా వెంకటేశ్వర్లు, 2వ వార్డు అధ్యక్షులు కోనేటి కృష్ణ, కౌన్సిలర్లు బెల్లి సత్తయ్య, జిట్టా బొందయ్య, జామండ్ల శ్రీనివాస్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యుడు రుద్రవరం యాదయ్య, రంగా వెంకన్న, ఇరగ దిండ్ల గణేష్, మందడి జనార్ధన్ రెడ్డి, ఎండీ గౌస్, ఆవుల ఆనంద్, ఎండీ యాసిన్ తదితరులు పాల్గొన్నారు. ఈ క్రింద పేర్కొన్న వారు వివిధ పార్టీ ల నుండి బిఆర్ఎస్ పార్టీ లోకి చేరినారు. కళ్లెం అశోక్,శిరీషాలా మహేష్, కళ్లెం రవి, శిరీషాలా బంగారి, కళ్లెం బాషా, శిరీషాలా మహేష్, శిరీషాలా అనిల్, కళ్లెం నరేందర్, కళ్లెం నాగరాజు, శిరీషాలా సాయి, శిరీషాలా లక్ష్మమ్మ, కళ్లెం ముత్తమ్మ, సళ్ళ రాధా, కళ్లెం శివ, శిరీషాలా సునీత, శిరీషాలా వసంత, కళ్లెం కృష్ణ, మాధగోని కృష్ణ గౌడ్, కత్తి శ్రీను, రావుల మని, అలకుంట్ల రాజు, వల్లపు, పాల్గొన్నారు.

## మాల్‌లో బీఆర్ఎస్ శ్రేణుల ప్రచారం

**చింతపల్లి నవంబర్ 10 (మనం న్యూస్):** దేవరకొండ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ గెలుపును ఆకాంక్షిస్తూ చింతపల్లి మండలం గొడకొండ్ల గ్రామపంచాయతీలోని వేంకటేశ్వ రనగర్ (మాల్)లో శుక్రవారం బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం జోరుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువజన నాయకులు బాదేపల్లి పులిరాజు గౌడ్, మాస భాస్కర్, ఆకుతోట నరసింహ, మల్లోజు గోపీ, అండేకార్ హరిప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.



## మాలల జేఏసీ నుండి గోలి సైదులు నామినేషన్ దాఖలు

**నల్గొండ నవంబర్ 10( మన న్యూస్)** నల్లగొండ ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మాల సామాజిక వర్గాన్ని విస్మరించిన సందర్భంగా సామాజిక న్యాయం చేయనందుకుగాను మాలల జేఏసీ నుండి ప్రతిపాదించిన జాతీయ మాల మహానాడు నేషనల్ స్టీరింగ్ కమిటీ మెంబర్ గోలి సైదులు గారిని ప్రతిపాదించి నల్లగొండ అసెంబ్లీ నియోజకవర్గం నుండి పోటీ చేయించడం జరిగినది ఈ సందర్భంగా అభ్యర్థి గోలి సైదులు మాట్లాడుతూ తను ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీల తరఫునుండి గత కొంతకాలం నుండి సామాజిక ఉద్యమాలు చేస్తూ నల్లగొండ నియోజక వర్గం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని వారికి భవిష్యత్తులో ఎలాంటి ఇబ్బందులకు గురి అయిన వాళ్ల కు పూర్తిగా అందుబాటులో ఉండి తమ వంతు సహాయ సహకారాలు చేస్తానని అదేవిధంగా ఉమ్మడి నల్లగొండ జిల్లాలో అగ్రకుల ప్రాబల్యం ఎక్కువ ఉన్నందున వారి చెరసాలల నుండి విముక్తి పొందే విధంగా తమవంతు కృషి చేస్తానని బరిలో ఉంటానని తనను గెలిపించి తెలంగాణ అసెంబ్లీకి పంపించాల్సిందిగా విజ్ఞప్తి చేయడం జరిగినది... ఈ సందర్భంగా మాల సంఘాల MRPS సంఘాల నాయకులు సీనియర్ చింతపల్లి లింగమయ్య, తెలగమల్ల మురళి, గండమల్ల శ్రీనివాస్ మరియు కొంతమంది ప్రతిపాదించడం నామినేషన్ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.

# చిరుమర్తి గెలుపు కోసం దశాదిశా నిర్దేశించిన శేపూరి రవీందర్



**చిట్యాల, నవంబర్ 10(మనం న్యూస్ ):** చిట్యాల మున్సిపల్ కేంద్రంలో పొన్నం లక్ష్మయ్య పట్టణ పార్టీ అధ్యక్షుడి అధ్యక్షతన రాజరాజేశ్వరి మినీ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజా ప్రతినిధులు వార్డు అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు మరియు ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగినది. ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి నకిరేకల్ నియోజకవర్గ నాయకులు శేపూరి పూరి రవీందర్ (ఎక్స్ జెడ్పిటిసి ఒకటో వార్డు కౌన్సిలర్) బిఆర్ఎస్ పార్టీలో చేరినందున వారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ పరిచయ కార్యక్రమం చేయబడినది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ శేపూరి రవీందర్ త్వరలో జరగబోయే శాసనసభ ఎన్నికలకు చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం ఎలా ముందుకు వెళ్లాలనేది దశా దిశా కొన్ని ముఖ్య సూచనలు ఇస్తూ ప్రసంగించారు. ఇట్టి సమావేశంలో ముఖ్య అతిథులుగా చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య , చిట్యాల మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కూరెల్ల లింగస్వామి , మెండే సైదులు, కౌన్సిలర్ జమాండ్ల శ్రీనివాస్ రెడ్డి, పందిరి రమేష్, జిట్ట బొందయ్య, బెల్లీ సత్తయ్య యాదవ్, సిల్వర్ శేఖర్, గోధుమ గడ్డ జలేంధర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు, పాటి మాధవరెడ్డి ఎస్కే షుకూర్, రుద్రవరం యాదయ్య, జగని బిక్షం రెడ్డి, కందాడి రమేష్ రెడ్డి, కోనేటి ఎల్లయ్య, పోలేపల్లి సత్యనారాయణ, ఆరూరి సత్తయ్య, శీల సత్యనారాయణ, రంగ వెంకన్న, చిత్ర గంటి ప్రవీణ్, మారగోని రమేష్, అమ్మరోజు మదన్, బుల్లుగురి సైదులు, ఎస్కె గౌస్, ఆవుల ఆనంద్, కొంతం సత్తిరెడ్డి, వరకాంతం నరేందర్ రెడ్డి, పాల ఉషయ్య, వల్ల మల్ల యాదగిరి, ఎండి యాసిన్, నీలా శివకుమార్ ,జోగు శ్రీకాంత్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# అవినీతి పాలన అంతం చేద్దాం కాంగ్రెస్ పార్టీని గెలిపించుకుందాం

## -కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి





**భూదాన్ పోచంపల్లి,నవంబర్ 10 (మనం న్యూస్):**-మున్సిపల్ కేంద్రంలోని వివిధ వార్డులలో భువనగిరి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ ప్రచారాన్ని నిర్వహించడం జరిగింది, అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని ప్రభుత్వం వచ్చిన వెంటనే ఆరు పథకాలు అమల్లోకి వస్తాయని ప్రతి ఒక్క పేదవాడు ధైర్యంగా అవినీతి లేకుండా ప్రభుత్వం కొనసాగుతుం దని అవినీతి పాలన అంతం కావాలి అంటే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కి రావడం చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరూ హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను వేడుకోవడం జరిగింది, అనంతరం ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తడక వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్, పట్టణ అధ్యక్షులు భారత లవ కుమార్, మోటె రజిత రాజు, మర్రి నర్సింహారెడ్డి,సామ మధుసూదన్ రెడ్డి,సామ మోహన్ రెడ్డి,పిలాయిపల్లి ఉపస ర్పంచ్ పాడాల సతీష్ చారి, గునిగంటి రమేష్ గౌడ్,కుక్క కుమార్, గునిగంటి వెంకటేష్‌గౌడ్, కీర్తి సంజీవ,జింకల కుమార్,గ్యార సందీప్ కుమార్,జింకల జయసూర్య పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన నాంపల్లి మండల వాసి కోనేటి సుజాత



**మనం న్యూస్ నాంపల్లి:** నాంపల్లి మండలానికి చెందిన కోనేటి సుజాత గారు గత సంవత్సరం క్రిందట బీఎస్పీ పార్టీలో జాయిన్ అయ్యి చురుకుగా పనిచేస్తున్న తీరును చూసి జూబ్లీహిల్స్ ఇన్చార్జిగా ప్రకటించిన రాష్ట్ర అధ్యక్షులు ప్రవీణ్ కుమార్ సార్ గారు. హైదరాబాద్ కేంద్రీకరణంగా చేసుకుంటూ టిఎస్పిఎస్ బోర్డు వివాదంలో రాష్ట్ర ప్రభుత్వాన్ని నిరసిస్తూ గన్ పార్క్ వద్ద నిరుద్యోగులకు న్యాయం జరగాలని చేసిన నిరసన కార్యక్రమంలో A1వన్ ముద్దాయిగా అరెస్టు అయ్యి,ఇలా ఎన్నో కార్యక్రమాలు ప్రభుత్వాన్ని నిరసిస్తూ అలాగే పార్టీ బలోపేతానికి కృషిచేసిన విధానంలో తనను గుర్తించి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే టికెట్ ఇచ్చిన రాష్ట్ర అధిష్టానం.నన్ను గుర్తించి టికెట్ ఇచ్చిన అధిష్టానానికి ఎప్పుడు నమ్మకంగా పార్టీ బలోపేతం కృషి చేస్తానని తెలియజేశారు,తెలుసుకున్న కుటుంబీకులు హర్షనీయంగా ఉన్నారు.

# రాజగోపాల్ రెడ్డి నామినేషన్‌కి భారీగా తరలివెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు

**మర్రిగూడ, (నవంబర్ 10)మనం న్యూస్ :** మునుగోడు కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోమటిరెడ్డి రాజగోపాల్ నామినేషన్ కి మర్రిగూడ మండలం నుండి కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలి వెళ్లారు. మండలంలోని రామ్ రెడ్డి పల్లి గ్రామం నుండి యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు బేత వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు ఆయన తో పాటు రవీందర్ రావు, గ్రామశాఖ అధ్యక్షులు కారింగు నర్సింహా, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు నక్క కిరణ్, హనుమంతు ,కారింగు దేవేందర్, వెంకటేష్ తదితరులు వెళ్లారు .

# భాస్కరరావు గెలిస్తేనే మన భవిష్యత్ బాగుంటుంది




**దామరచర్ల నవంబర్ 10 (మనం న్యూస్ ):** దామరచర్ల గ్రామం లో ఎర్రనామ్ కాలని, వీరభద్ర పురంలో BRS ప్రచార కార్యక్రమం లో అభివృద్ధి కి ఓటు వెయ్యాలి అని భాస్కరరావు గారు గెలిస్తేనే మన భవిష్యత్తు బాగుంటుంది అని ఓటర్ల కి వివరిస్తున్నా నాయకులు.. కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దారగాని. వెంకటేశ్వర్లు గౌడ్, కోండరపు బ్రదర్స్ ,మాజీ.వైస్ సర్పంచ్ వీరసైదులు, నాగేశ్వరావు ,గిరిజన నాయకులు అజ్మీరా.మాలునాయక్, కోటగిరి.లక్ష్మణ్ గుప్తా..పిచ్చయ్య,పాల్గొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన కుంభం



**భువనగిరి ప్రతినిధి, నవంబర్ 10 (మనం న్యూస్):** భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం కీ.శే బెల్లి లలిత కుమారుని వివాహానికి హాజరైన నూతన వధూవరులను ఆశీర్వదించారు. భువనగిరి పట్టణంలోని ఏకే ప్యాలస్ లో జరిగిన సూర్య ప్రకాష్ వినోద నూతన దంపతులను దీవించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బీర్ల ఐలయ్య, విమలక్క, టీపీసీసీ డెలిగేట్ తంగెల్లపల్లి రవికుమార్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ మరియు అన్ని మండలాల ప్రజా ప్రతినిధులు, నాయకులు హాజరయ్యారు.

# జన సంద్రోహం నడుమ బిసీవైపి అభ్యర్థి అబ్దుల్ మాలిక్ నామినేషన్



**కోదాడ,నవంబర్ 06మనం న్యూస్:** భారీ జన సంద్రోహం నడుమ పట్టణ విధులలో ర్యాలీగా బిసీవైపి అభ్యర్థి అబ్దుల్ మాలిక్ నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా అబ్దుల్ మాలిక్ మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో అవినీతి రాజకీయాలకు కుటుంబ రాజకీయాలకు ఫుల్ స్టాప్ పెడతామని అన్నారు. కోదాడ నియోజకవర్గం లో ఉన్న సమస్యలను నేను అనుభవించిన వ్యక్తిని కాబట్టి ఆ సమస్యలను పరిష్కరిస్తానని అన్నారు.నా నామినేషన్ కి వచ్చిన నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. నా గుర్తు చెరుకు రైతు గుర్తు పై నాయకులు కార్యకర్తలు ప్రజలు ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో గద్ద నరేందర్ ,కోదాడ నియోజకవర్గ బీసీవైపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెసు రాష్ట్ర నాయకుడు ప్రసన్న రాజ్



**నకిరేకల్, నవంబర్ 10,(మనం న్యూస్):** బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు నలగాటి ప్రసన్న రాజ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి, నేడు తన అనుచరులతో కలసి ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య ఆధ్వర్యంలో,మంత్రి కేటిఆర్ సమక్షంలో గులాబీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చెరుకు సుధాకర్, నార్కట్ పల్లి ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి,ప్రజా ప్రతినిధులు,తదితరులు ఉన్నారు.

# వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



**చిట్యాల,నవంబర్ 10(మనం న్యూస్ ):** చిట్యాల మండలం వనిపాకల గ్రామ సర్పంచ్ మేడి లింగమ్మ నర్సింహ, వార్డు మెంబర్ బోడ్డుపల్లి రమేష్, మేడి రవి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, అక్కెనపల్లి అనిల్ (బిజెపి బూత్ అధ్యక్షుడు), మేడి అంజి, మామిడి శంకర్, బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి నకిరేకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాధారణంగా ఆహ్వానించారు.

## బిజెపి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన నకిరేకంటి మొగులయ్య



**నకిరేకల్,నవంబర్ 10,(మనం న్యూస్):** బిజెపి నకిరేకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థిగా నకిరేకంటి మొగులయ్య శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. నకిరేకల్ పట్టణంలోని బైపాస్ నుండి కారు మరియు బైక్ ర్యాలీతో స్థానిక ఎన్నికల రిటర్నింగ్ అధికార కార్యాలయనికి చేరుకొని తన నామినేషన్ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి ప్రచారం నిర్వహించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు

**చిట్యాల, నవంబర్ 10(మనం న్యూస్ ):** చిట్యాల మండలం




తాళ్లవెల్మాంల గ్రామంలో నకరేకల్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ శాసనసభ అభ్యర్థి చిరుమర్తి లింగయ్య గెలుపు కోసం జనగాం నరసింహ గౌడ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటేసి చిరుమర్తి లింగయ్యను గెలిపించాల్సిందిగా కోరారు. కేసీఆర్ పాలనలోనే ఎన్నో సంక్షేమ పథకాలు ప్రజలకు అందాయని, గ్రామ ప్రజలకు వివరిస్తూ గడపగడప ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు నల్లబెల్లి రమేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు నక్క కృష్ణ, కొండే మల్లయ్య, బత్తుల వెంకన్న, మామిడాల పాండు, బత్తుల వెంకటేష్, మాధగొని సాయిరత్నం, కొమ్మగొని బిక్షం, బత్తుల లింగస్వామి, నల్లవెల్లి రమేష్, నల్లవెల్లి శంకర్, మాలిగ బక్కయ్య, జనగాం నరసింహ, మాలిగ శంకరయ్య,మోతే వెంకట్ రెడ్డి, మాధగొని నరసింహ పామునుగుల్ల రాజు, పాముసుగుల యాదగిరి, నకిరే కంటి శివ, జనగాం వినయ్, పాముసుగుల లింగస్వామి, గట్టోజు సత్తయ్య, కొమ్మనపల్లి రమేష్, ప్రశాంత్ మరియు ముఖ్య నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు.

## భీమా వినియోగించుకోండి



**దామరచర్ల నవంబర్ 10 (మనం న్యూస్ ):** ఈరోజు దామరచర్ల మండల కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ దామరచర్ల వారి అద్వర్యలో ఏర్పాటు చేసిన 399 రూపాయలకే 10లక్షల ప్రమాద బీమా గురించి ప్రజలకు అవగాహన కల్పిస్తున్న పోస్ట్ మాస్టర్లు బాల సత్యనారాయణ, విద్య గార్లు ఈ్షర్యక్రమ%శీ%లో గడ్డం నాగేష్, పరంగి సురేష్, కోటయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు,

# కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బిఆర్ఎస్ కార్యకర్తలు





**వలిగొండ, నవంబర్ 10(మనం న్యూస్):** వలిగొండ మండలంలోని వర్కట్పల్లి గ్రామ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు సుమారు 30 మంది ఆ పార్టీని విడిచి శుక్రవారం భువనగిరి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారిని పార్టీలోకి ఆహ్వానించి కండువా కప్పారు.

చేరిన వారిలో గ్రామానికి చెందిన బంగారి ప్రవీణ్, మీసాల గణేష్, కందుకూరు వంశీ, మీసాల రామకృష్ణ, దప్పు కిషోర్, కందుకూరి రాజు, చందు, ఈశ్వర్, నితిన్, భరత్, జగన్, విగ్నేష్, విక్రమ్, తరుణ్, ప్రవీణ్, సైదులు, నవీన్, నరేష్ తదితరులు చేరారు. అదే విధంగా వలిగొండ పట్టణ కేంద్రానికి చెందిన బత్తిని పాండు బి ఆర్ ఎస్ పార్టీని వీడి కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో సొంత గూటికి చేరారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ ప్రధాన కార్యదర్శి మైపాల్, సభ్యులు గిరిబాబు గ్రామ శాఖ అధ్యక్షుడు లోడి వెంకటేష్ గౌడ్, ఉపాధ్యక్షులు మీసాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన నామినేషన్ ఘట్టం – నల్గొండ నియోజకవర్గానికి 58 మంది అభ్యర్థులు 72 నామినేషన్లు దాఖలు

**నల్గొండ, నవంబర్ 10 (మనం న్యూస్)** జరుగుతున్న సాధారణ ఎన్నికల్లో భాగంగా 3వ తేదీ నుంచి 10వ తేదీ వరకు నిర్వహించిన నామినేషన్ల కార్యక్రమంలో ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు 58మంది అభ్యర్థులు 72 నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ ప్రక్రియ చివరి రోజు కావడంతో అభ్యర్థులు అత్యధికంగా 30నామినేషన్లు దాఖలు చేశారు. చివరి రోజు బీజేపి అభ్యర్థిగా మాదగోని శ్రీనివాస్ గౌడ్, బీఎస్పీ అభ్యర్థి మటి రెడ్డి సాయితేజ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రెబల్ కొండేటి మల్లయ్యతో పాటు పలువురు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.

## నామినేషన్ ముగింపు



**మనం ,నిడమనూరు:** నామినేషన్ చివరి రోజున బిఎస్పీ అభ్యర్థి లోకనబోయిన రమణ ముదిరాజ్ నామినేషన్ దాఖలు వేశారు, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో నుండి నామినేషన్ చివరి రోజు కావడంతో భారీ ఎత్తున నామినేషన్లు రావడంతో ఆర్వో కార్యాలయంలో సందడి వాతావరణం నెలకొన్నది. ఇప్పటివరకు మొత్తం 28 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు.

## మేనిఫెస్టోను విడుదల చేసిన పిల్లి రామరాజు



**నల్గొండ నవంబర్ 10( మనం న్యూస్):** నల్లగొండ నియోజకవర్గ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ అభ్యర్థి పిల్లి రామరాజు ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్ చేశారు, తాను ఎమ్మెల్యేగా గెలిస్తే నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు మేధావులతో సంప్రదించి 200 సమస్యలను గుర్తించడం జరిగిందని అన్నారు. నల్గొండ నియోజకవర్గంలో గత 30 సంవత్సరాలుగా ఎమ్మెల్యేలుగా ఉన్న నాయకులు చేసింది ఏమీ లేదని అన్నారు. తాను చేస్తున్న సేవకు నల్లగొండ నియోజకవర్గ ప్రజల మద్దతు ఉందని తెలిపారు. శుక్రవారం తన క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పందుల సైదులు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన డిఎస్ఓ



**శాలిగౌరారం నవంబర్ 10 (మనం న్యూస్):**శాలిగౌరారంగ్రామంలో వానాకాలం 20.23-24 సీజన్‌కు సంబంధించిన పిఏసిఎస్ సెంటర్లను పిపిసి అడ్లూరు ఏఎంసీ శాలిగౌరారం జిల్లా పౌరస రఫరాల అధికారి వి వెంకటేశ్వర్లు మరియు డిఎం సివిల్ సప్లై మేనేజర్ నాగేశ్వరరావు డి. టీ జ్యోతి డి ఎస్ ఓ గారు మాట్లాడుతూ నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయవలసిందిగా సూచించినారు మరియు మార్కెట్లో సీసీ కావడంతో ధాన్యం ఆరబోసిన రైతులు ఏ రోజుకు ఆ రోజు దగ్గర కుప్ప నూర్చుకోవాలనిఆదేశించారు రాశులపై పట్టాలు రైతులు భద్రతగా కప్పుకోవాలని కోరారు ట్యాబు ఎంట్రీలు వేగవంతం చేయవలసిందిగా సెంటర్ ఇన్చార్జి లకు సూచించడం జరిగినది వీరి వెంట పిఏసిఎస్ శాలిగౌరారం సీఈఓ నిమ్మల ఆంజనేయులు సెంటర్ ఇన్చార్జీలు కర్ణాటక శంకర్ తాటిపాముల జయరాజు ట్యాబు ఆపరేటర్స్ నిమ్మల నరేష్ ఉప్పరమైన నరేష్ బండారు మహేష్ రైతులుపాల్గొన్నారు.

## అట్టహాసంగా బీఎస్పీ అభ్యర్థి కోమటిరెడ్డి సాయితేజరెడ్డి నామినేషన్ పత్రాలు దాఖలు

**నల్లగొండ నవంబర్ 10 (మనం న్యూస్)** నియోజకవర్గం బీఎస్పీ అభ్యర్థి కోమటిరెడ్డి సాయి తేజ రెడ్డి నేడు అట్టహాసంగా నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. ముందుగా వీటి కాలనీ ఆంజనేయ స్వామి టెంపుల్ వద్ద నామినేషన్ పత్రాలు ఉంచి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం అశేష జనవాహినితో గడియారం సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించి అక్కడి నుండి ఆర్ఓ కార్యాలయానికి వెళ్లి నామినేషన్ పాత్రలు దాఖలు చేశారు. అనంతరం మీడియా సెంటర్లో మాట్లాడుతూ ఇప్పటివరకు గెలిచిన ఎమ్మెల్యేలు నల్లగొండను పట్టించుకోలేదని బహుజనుల ప్రతినిధిగా తనను గెలిపిస్తే నల్లగొండ నియోజక వర్గం అభివృద్ధితో పాటు యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి ఉద్యోగ నోటిఫికేషన్ వేపిస్తామని తెలిపారు. పోటీలో ఉన్న అభ్యర్థులు ప్యాకేజీలు గ్యారెంటీలు అంటూ



జనాన్ని మోసం చేస్తున్నారని ఆరోపించారు. కార్యక్రమంలో నల్లగొండ జిల్లా ఇన్చార్జి పంబాల అనిల్ ,జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల కాన్సిరాం .జిల్లా కోశాధికారి చాంద్ భాషా. జిల్లా మహిళా కన్వీనర్ తోకల ఎలిజిబెత్ .మరో జిల్లా అధ్యక్షురాలు గోల్కొండ కవిత. నల్గొండ నియోజకవర్గ అధ్యక్షులు అభిలాష్ .మండల అధ్యక్షులు గ్రామ శాఖ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు అభిమానులు కర్షకులు కార్మికులు పార్టీ అభిమానులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు